# Dravidian University Students Selected for National Integrated Camp

01.11.2017

నవంబర్ 7వ తేదీ నుండి 18వ తేదీ వరకు జమ్మూలో జరిగే ఎన్.సి.సి, "నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు"కు ఆంధ్రప్రదేశ్ నుండి పది మంది విద్యార్థులు, ఆరు మంది విద్యార్థినీలు ఎంపిక కాగా, ద్రావిడ విశ్వవిద్యాలయం నుండి ఎన్.సి.సి విద్యార్థులు సతీష్, సోహెల్‌లు ఎంపికయ్యారని ఎన్.సి.సి ఆఫీసర్ పి.శ్రీకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు మాట్లాడుతూ... జాతీయ స్థాయిలో జరిగే ఎన్.సి.సి క్యాంపుకు మొదటి సారిగా విశ్వవిద్యాలయం నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని, ఆంధ్రప్రదేశ్ తరపున 16 మంది విద్యార్థులు ఎంపిక కాగా, అందులో ద్రావిడ విశ్వవిద్యాలయం నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, ఎన్.సి.సి ఇన్‌స్ట్రక్టర్ మణివేలు కుమార్‌లు పాల్గొన్నారు.

